***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

**తేది : 23 జనవరి, 2017.**

## సిపియం రాష్ట్ర కార్యదర్శి పి. మధు అక్రమ అరెస్టుకు ఖండన.

ఛలో గొట్టిపాడు కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.కృష్ణయ్య తదితరులను ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

పెదగొట్టిపాడులో అగ్రకుల పెత్తందార్ల దాడికి గురై, గత 22 రోజులుగా దళితులు సాంఘిక బహిష్కరణ ఎదుర్కొంటున్నారు. దళితులకు కౌలుకిచ్చిన పొలాలను తిరిగి ఇచ్చేయాలని, పాత బాకీలు వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేయడం, పాలకేంద్రంలో పనిచేస్తున్న దళిత యువకుడ్ని పనిలోంచి తీసివేయడం, సెలూన్లలో క్షౌరాలు చేయకపోవడం, కిరాణా షాపుల్లో సరుకులు అమ్మకపోవడం, ఊరిలో ఉన్న దళిత యువకుడి ఎలక్ట్రికల్ షాపుని ఖాళీ చేయమని డిమాండ్ చేయడం, పాఠశాలల్లో దళిత విద్యార్థులను వేరుగా కూర్చోబెట్టడం లాంటి వివక్షకు పాల్పడుతున్నా పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం నివారించకుండా పెత్తందార్ల కొమ్ముగాస్తున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం తాత్సారం చేస్తూ మద్దతు తెలుపుతున్నవారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారు. రక్షణ లేక భయభ్రాంతులకు గురవుతున్న దళితులకు సంఘీభావంగా వివిధ రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు, ప్రజాతంత్రవాదులతో ఏర్పడిన పెదగొట్టిపాడు దళిత బాధితుల పోరాట సంఘీభావ కమిటీ ఈనెల 24న ఛలో గొట్టిపాడు కార్యక్రమానికి పిలుపిచ్చింది. దీనిని విచ్ఛిన్నం చేయడానికి గత రెండు రోజులుగా గుంటూరు జిల్లాలో నాయకులను, కార్యకర్తలను నిర్బంధిస్తున్నారు.

సమస్యను పరిష్కరించాల్సిన పోలీసు, ప్రభుత్వం రాజకీయ పార్టీల నాయకులపైన, దళిత సంఘాల నాయకులపైన నిఘా పెట్టి వారిని ఇళ్ళవద్ద అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాతంత్ర హక్కులను కాలరాయడమే. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, గొట్టిపాడు దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని, పెత్తందార్లను అరెస్టు చేయాలని, సాంఘిక బహిష్కరణ తొలగించే చర్యలు చేపట్టాలని వాపమక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజాతంత్ర వాదులంతా ప్రభుత్వ నిర్బంధ చర్యలను ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

ప్రభుత్వ నిర్బంధ చర్యలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | | |
|---|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ | |
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |